కామెడి కథ

# కట్నాలగోల కన్నెపిల్లలీల


అక్టోబరు ఒకటి.

కోటీశ్వరుడైన ఆ ఊరి పెదకాపు ఒక్కగానొక్క కొడుకు ప్రసాదు పుట్టిన రోజు. ఒక్కరోజు ఆలస్యంగా పుట్టివున్నా గాంధీ, శాస్త్రి అంతటి ధైర్యస్థుడయ్యేవాడేమోకాని ఒక్కరోజు ముందుగా పుట్టిన పాపానికి పదిహేడేళ్ళ వయసులో కూడా పిల్లిని చూసినా భయపడేంత పిరికివాడయ్యాడు.

అదే అదనుగా భావించిన అతని బావ శీనయ్య పెద్ద దిక్కులేని ఆ ఇంట్లోకి చేరాడు అప్పట్లో.

అతని బలహీనతను ఆసరాగా చేసుకొని బావమర్దిని ఎలాగైనా చంపి ఆ ఆస్తికి వారసుడు కావాలనుకున్నాడు. శీనయ్య పెట్టే చిత్రహింసలు భరించలేని ప్రసాదు ఏడేళ్ళ క్రితమే చదువుమానేసి ఇంట్లోంచి పారిపోయాడు. ఈ ఏడేళ్ళలో ప్రసాదు ఇంటి ముఖం కూడా చూడలేదు. అసలు తన బావమరిది బ్రతికేవున్నాడో, చనిపోయాడో పట్టించుకోని శీనయ్య ఆ ఆస్తికి వారసుడిగా చెలామణీ అవుతూ, బావమరిది మీద ప్రేమ ఇంకా వుందనిపించుకోవడం కోసం ఏదో ఉడుతాభక్తిగా సంవత్సరానికి ఓ వందో రెండొందలో ఖర్చుపెట్టి ప్రసాదు బర్త్‌డే ఫంక్షన్ జరిపిస్తుంటాడు.

ఈ సారి ఆ కొద్దిపాటి ఫంక్షన్ కూడా వేయకపోవడంతో ఆ ఇంట్లో పనివేసే బ్రహ్మం, గోపయ్యలకు అనుమానం వచ్చి—



## యం. యస్. భాను

"అయ్యా... వినబాబు బర్త్‌డే..." అని గుర్తు వేశారు.

"వద్దురా బ్రహ్మం... అది ఈ ఇంటికే అరిష్ట మేమో అనిపిస్తుంది" అన్నాడు.

"అరిష్టమా? నా పాడె... ఖర్చెందుకను కుంటే మానెయ్యండి" శివయ్య పిసినారితనాన్ని గుర్తువేశాడు బ్రహ్మం.

సరిగ్గా అప్పుడే ఫోను రింగయ్యింది. బ్రహ్మం ఫోనెత్తాడు.

"హలో... వైజాగ్ నుండి ట్రంకాలా? శివయ్యగారు లైన్లో ఉండండి" అంటుండగా శివయ్య రిసీవర్ అందుకున్నాడు.

"హలో... ఎవరు మాట్లాడేది..."

"ప్రసాదు" వినిపించింది అవతలి కంఠం.

"ప్ర... సా...దు" అంటే ప్రభుత్వ సారాయి దుకాణమా?"

"కాదు"

"సినిమా యాక్టరు రాజేంద్రప్రసాదువా?"

"కాదంటుంటే"

"పోనీ... లేట్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బాబూ రాజేంద్రప్రసాదా?"

"కాదు... బావా... నేను... నీ బావమర్ది ప్రసాదుని."

"ఏంటి నాయనా? జోక్ వేస్తున్నావా? ఓరి నీ పెళ్ళాం ముండమొయ్య... నువ్వు నిజంగా పిచ్చాసుపత్రి నుండి పారిపోయిన వాడివే... మా బావమర్ది ప్రసాదుగాడు పోయి ఏడేళ్ళయింది. నీకు మెంటల్ బాగా ముదిరినట్టుంది. మళ్ళా పిచ్చాసుపత్రికి పోయి మంచి ట్రీట్‌మెంట్ తీసుకో" అన్నాడు మండిపడుతూ.

"అయ్యో... నేను చావలేదు బావా... బ్రతికే వున్నాను... అపచారం" అన్నాడు అవతలి నుండి.

"అపచారమా...? ఆవకాయ... నోరు మూసుకొని ఫోనుపెట్టెయ్ " అనగానే అవతలి వ్యక్తికి కోపం వచ్చిందేమో...

"ఓరి నీయమ్మ కడుపు మాడా... ఇంతకూ నువ్వు మా బావేనా? నీ పెళ్ళాం ముండమొయ్య నీ పేరు శివయ్యేనా? నీ పెళ్ళాం తాడు పుటుక్కున తెగిపోను నేను చచ్చిపోవడం ఏంటి? దర్జాగా బ్రతికే వుంటేను... నీ పిండాకూడు పెన్నానది ఒడ్డున పెట్టా నేను..." అని ఇంకా ఏదో అనబోతుంటే గుండెలు గతుక్కుమన్న శివయ్యకు తన బావమర్దే అని రూఢీ అయింది.

"వద్దురా బాబు వద్దు... ఫోనులో గూబగుయ్ మనిపించొద్దు... నువ్వు బ్రతికే వుండి వుంటావ్? నా బావమర్దివే అయ్యుంటావ్? ఇక డౌట్ లేదు" అని షాక్ తిన్నవాడిలా పైకి చూస్తూ నోరు తెరిచాడు ఫోను కట్ అయినా రిసీవర్ పెట్టకుండా.

అది గమనిస్తూ చాలా సేపటి వరకూ నిలబడిన బ్రహ్మం, గోపయ్యలకు శివయ్య వున్నాడో, పోయాడోనన్న అనుమానం వేసింది. ఒకవేళ మూర్ఛరోగం కాదుకదా అన్నట్టు. తాళాలు చేతిలో పెట్టి ఓ బక్కెట్ నీళ్ళు తెచ్చి నెత్తిమీద పోశారు. అప్పటికి గాని స్పృహలోకి రాలేదు శివయ్య.

"ఒరేయ్... చేతిలో ఈ తాళాల గుత్తేంటి? నెత్తిమీద నీళ్ళేంటి?" నవ్వలేక ఏడ్వలేక అడిగాడు శివయ్య.

"ఆ ఫోనేంటో... ఆ ప్రసాదెవడో... మీరు అయిపోనట్టు అస్తులేంటో అర్థం కాక" అన్నాడు బ్రహ్మం ఇమిటేషన్ చేసి చెపుతూ.

"కరెంట్ షాకు కొట్టినట్టు ఈ ఫోను కూడా షాక్ కొట్టిందేమో... నా గొడుగు క్ర్ర కొంకి గొంతుకు తగిలిచ్చి లాగి క్రింద పడేద్దామనుకున్నా... ఇంకానయం ఆ పని చేసుంటే పీక బిగుసుకుపోయి ఠామ్మని చచ్చేవాడు" అన్నాడు గొడుగు గోపయ్య.

"ఇంతకూ ఆ ఫోనేంటో చెప్పి తగలడరేంటి?" కోపంగా అడిగాడు బ్రహ్మం.

"చచ్చాడనుకున్న మా బామ్మర్ది బ్రతికే వుండి వచ్చి ఛస్తున్నాడంట."

"ఎవరూ మన వినబాబే" అని గోపయ్య ఆనందంగా అంటుంటే...

"ఇంకా అనుమానమేంట్రా... అర్ధరాత్రి ఏ లంబాడి దెయ్యమో పీక్కుతిన్నట్టు అయ్యగారి ఫేసే చెపుతుంటేను" అన్నాడు బ్రహ్మం.

"ఇంతకూ ఇప్పుడు ఏం చేద్దాంరా" సలహా అడిగాడు శివయ్య.

"ఏముంది వినబాబు గారికి చార్జ్ అప్పచెప్పడమే."

"అంతమరి... లేకపోతే మక్కెలిరగతన్ని బొక్కలో తోస్తారు. రూల్సా? మజాకా"

"మరి నా సంగతో" అడిగాడు శివయ్య.

"ఏముంది... భుజం మీద విల్లుకుండ, చేతిలో కొంకి క్ర్ర... కాటిసీన్" అని గోపయ్య అనగానే— "అక్కర్లేదు. ఐడియా చెపుతాను" అని అంటుంటే బ్రహ్మం, గోపయ్య, శివయ్య వంక అలానే చూస్తుండిపోయారు.

శివయ్యకు ప్రసాదు అక్కతో పెళ్ళయి పది సంవత్సరాలయింది. అప్పుడు ఆ ఊరి మునసబుగా ముష్టి ఒంద రూపాయలు జీతం వచ్చే శివయ్య కట్నం ఇవ్వమని అడగలేదు కాని లింకు పెట్టాడు ప్రసాదు కట్నంతో.

ఒకే కొడుకు ఒక కూతురు కావడంతో ప్రసాదు పెళ్ళికి కట్నం ఎంత వస్తుందో అప్పట్లో అంత కట్నం తనకు ఇచ్చేట్లుగా అగ్రిమెంటు అయ్యాడు.

కాబట్టి ఇప్పుడు ప్రసాదుకు తనే మంచి కట్నం వచ్చే సంబంధం చూసి పెళ్ళిచేస్తే ఆ కట్నం తనకే.

ఆ అయిడియా బ్రహ్మం, గోపయ్యలకు చెప్పి మంచి కట్నం వచ్చే సంబంధాన్ని వేయాలని నిర్ణయించుకున్నాడు శివయ్య.

గోపయ్య, బ్రహ్మం చెరో ఊరెళ్ళి పెళ్ళిళ్ళ పేరయ్యలకు బదులుగా పెళ్ళికూతురు తండ్రులనే తీసుకొచ్చారు.

"అయ్యో ఈయన పెళ్ళికూతురు మామగారు... రెండు లక్షలు ఇస్తారట" అన్నాడు గోపయ్య ఒకరిని పరిచయం చేస్తూ...

"పెళ్ళికూతురుకి తండ్రి లేడా?" అడిగాడు శివయ్య.

"ఉన్నాడు కాని పెళ్ళిచేయాల్సిన బాధ్యత ఈయనదే... ఎందుకంటే ఆరునెలల క్రితం ఓ అమ్మాయిని లక్షరూపాయల కట్నంతో ఈయన కొడుక్కి చేసుకొచ్చాడు. మంచి ముహూర్తం చూసి మొదటి రాత్రికి గదిలోకి కూడా పంపించారు. ఆ గదిలో ఏం జరిగిందో ఎట్టా జరిగిందో ఆ దేవుడికే తెలుసు. పాపం తెల్లారేసరికి పెళ్ళికొడుకు ఠామని చచ్చిపడున్నాడు. అందుకే ఇంటికి ఓ గొడ్డొచ్చిన వేళ, కోడలొచ్చిన వేళ మంచిది కాదనుకున్న ఈ ముసలాయన తన కొడుక్కు తెచ్చిన లక్షతో పాటు మరో లక్ష ఎదురిచ్చి ఆ అమ్మాయిని ఏ ఇంటికైనా తరిమేద్దామనుకుంటున్నాడు. తమరేమైనా సెట్‌చేస్తారా?" అని గోపయ్య

అనగానే—

"సెటప్ వేయడం గాదు... ఇంకో ముక్క మాట్లాడిన నాలుక చీరేస్తాను. మనకు కావాల్సింది పెళ్ళయి ముండమోసిన వాళ్ళు కాదు. కట్నం ఎక్కువలో పెళ్ళికాని అమ్మాయి" అన్నాడు శివయ్య మండిపడుతూ.

"అయ్యా దాని సంగతి వదిలేయండి... ఇదిగో నేను పిలుచుకొచ్చిన ఈయన గారి కూతురికి అర్జెంటుగా పెళ్ళికావాలి. ఈ నెలలో అయితే లక్ష... వచ్చే నెలలో అయితే రెండు లక్షలు...పై నెలలో అయితే మూడు, అదే ఆపై నెలలో అయితే నాలుగు లక్షలు... ఇలా నెలకో లక్ష ఎక్కువ ఇస్తాడట" అన్నాడు బ్రహ్మం.

"అయితే పదో నెలలో ఫిక్స్ చేద్దాం... మొత్తంగా పదిలక్షలొస్తాయి" అని శివయ్య అనగానే 'లాభం లేదు... తొమ్మిది నెలలవరకే గ్యారంటీ. . పదో నెలయితే పదిలక్షలేం ఖర్మ, ఇరవై లక్షలు రావొచ్చు... నరుస తప్పితే ఇరవై పైసలు రాకపోవచ్చు" అన్నాడు బ్రహ్మం.

ఇరవై లక్షల సంబంధం ఇంటికే వచ్చిందంటే తానెంత అదృష్ట వంతుడో వూహించుకొని సంబరపడిపోయాడు శివయ్య... టెన్షన్‌కి తట్టుకోలేక పోతున్నాడు.

"ఆ లిటికేషన్ ఏదో త్వరగా విప్పరా బ్రహ్మ" అన్నాడు మురిసిపోతూ

"ఓ హీరో... ఓ హీరోయిన్... ఇద్దరూ ప్రేమించుకున్నారు... పెళ్ళికూడా చేసుకోవాలనుకున్నారు. కాని హీరోయిన్‌ని విలన్ పెళ్ళిచేసుకోవాలని బెదిరించాడు. హీరోయిన్ హీరోతో లేచిపోవాలనుకుంది. కాని ఇది గమనించిన విలన్ హీరోయిన్‌ని రేప్ చేశాడు. అడ్డం వచ్చిన హీరోని మర్డర్ చేశాడు... మర్డర్ చేసినందుకు ఏ శిక్ష పడుతుందో గాని రేప్ చేయబడ్డ హీరోయిన్‌కి మాత్రం కడుపొచ్చింది" అని స్టయిల్‌గా బ్రహ్మానందం చెపుతుంటే...

"ఒరి నీ పెళ్ళాం ముండమొయ్య. సినిమా కథ ఆపేసి అసలు సంగతి చెప్పరా" అన్నాడు కోపంగా.

"సినిమా కథ! నా గోళ... ఇప్పుడు చెప్పిన ఆ హీరోయిన్ మన పెళ్ళికూతురు... ఇప్పుడు ఫస్టు మంతేకదా! అందుకే ఇప్పుడైతే ఓ లక్ష, రెండోనెలలో అయితే రెండు లక్షలు, అలా... అలా... పెరిగిపోతుందన్నమాట" అన్నాడు బ్రహ్మం.

"మరి పదో నెలలో అయితే పదిలక్షలు ఎందుకు రావూ అని బల్లగుద్ది అడుగుతున్నాను" అన్నాడు గోపయ్య.

"పదోనెలకల్లా ఆ పెళ్ళికూతురు ప్రసవిస్తుంది కదా... ఒకవేళ ఆడపిల్లే పుట్టిందనుకుందాం. అప్పుడా పాపకి కట్నం కావాల కదా! అందుకే తల్లీ కూతుళ్ళకిద్దరికి కలిపి చెరోపది చొప్పున ఇరవై లక్షలు ఇప్పుడే ఇస్తాడు అదే మగబిడ్డను కుందాం. కనని తండ్రికి కట్నం తెచ్చి పెడతాడు కదా... అందుకని అప్పట్లో కొడుకుకి రాబోయే కట్నాన్ని ఇప్పుడివ్వాలనుకున్న తల్లి కట్నంతో బెల్లుపెట్టే విల్లిగన్న కూడా ఇవ్వనంటున్నాడు. కదండి" అని అడిగాడు బ్రహ్మం ఆ పెళ్ళికూతురు తండ్రితో.

"ఇచ్చితంగా చెప్పావు... ఇం[illegible] మన్నా డా



బొంబాయి 'ఘటోత్కచుడు'

హిందీ విలన్ 'రజాక్ ఖాన్' ఆరున్నర అడుగుల ఎత్తు. 132 కేజీల బరువుతో నడుస్తుంటే కొండ కదులుతున్నంత శబ్దం అవుతుందట. 'తేరే పాయల్ మేరేగీత్' చిత్రంలో నటిస్తుంటే అభిమానులు 'ఓ ఘటోత్కచా' అని పిలవటం మొదలు పెట్టారట. అతను టి.వి. మహాభారతంలో ఘటోత్కచుడుగా నటించాడు.

ట్లుంటే అడిగేయమను" అన్నాడు పెళ్ళికూతురు తండ్రి...

బ్రహ్మం మాటలకు పిచ్చిపట్టినట్లనిపించింది శివయ్యకి...

"ఒరి నీ పెళ్ళాం ముండమొయ్య... దాసరి నారాయణ రావు డైలాగుల్లా తిమ్మిని బమ్మిని చేసి ఇవరకు ఇదా నువ్వు చెప్పేది. తూ... మీ వల్ల కాదుగాని నేనే వెళ్ళి ఓ మంచి సంబంధం చూసొస్తా" అని కోపంగా బయలుదేరిన శివయ్య ఎదురుగా కనిపించే సీను చూసి షాక్ తిన్నాడు... ఎందుకంటే... తన బావమరిది ప్రసాదు వాకిట్లోనే నిలబడి వున్నాడు. కాని... శివయ్య బిత్తరపోతూ గుడ్లు తేలేసింది తన బావమర్ది ప్రసాదు వచ్చి సంభాషణంతా విని వుంటాడేమోనన్న అనుమానంతో కాదు.

తన బావమర్దికి పెళ్ళిచేసి కట్నం కాజేయాలనుకుంటే ఆ వచ్చిన బావమర్ది ఒక్కడే రాక తనతో పాటు తీసుకొచ్చిన ప్రియురాలి భుజం మీద చేయివేసి 'ఈవిడే నాకు కాబోయే భార్య అన్నట్లు నిలబడి ఫీలింగ్ ఇస్తున్నందుకు.

★ ★ ★

లక్ష్మితో పెట్టుకుంటే కొరివితో తలగోక్కున్నట్లే అనుకున్న శివయ్య ఈసారి తన బావమర్ది ప్రసాదునే పైకి పంపించాలని ప్లాను వేసుకున్నాడు. అదీ ఎవరికి అనుమానం రాకుండా వుండాలంటే కత్తితో పొడవకుండా, రివాల్వర్‌తో కాల్చకుండా, బాంబుతో పేల్చకుండా వుండేది కరెంట్ షాక్ ఒక్కటే అని బ్రహ్మం, గోపయ్యలతో చెప్పి బాత్‌రూంలో అరేంజ్ చెయ్యించమన్నాడు. రాత్రికి రాత్రే ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి అరేంజ్ చేయించాడు బ్రహ్మం.

ఉదయం నిద్రలేవగానే బాత్‌రూమ్‌లో స్నానం చేయను వెళ్ళాడు ప్రసాదు... బయట నిలబడి వున్న శివయ్య, బ్రహ్మం, గోపయ్య స్నానం చేయడం ఎప్పుడు పూర్తి అవుతుందా? కరెంట్ వైర్‌కు తగిలించివున్న తడి టవల్ ఎప్పుడు అందుకుంటాడా? ఎప్పుడు షాక్ కొట్టినట్లు గావుకేక వినిపిస్తుందా అని ఎదురుచూస్తున్నారు.

"అయిదు నిముషాలైనా గావుకేక వినిపించదేంటి?" అని అడిగాడు గోపయ్య.

"టీనేజ్ కదా... రుద్దుడు ప్రోగ్రాం పెట్టి వుంటాడు" అన్నాడు బ్రహ్మం.

మరో అయిదు నిముషాలు గడిచాయి...

"అబ్బా ఇంక ఎంతసేపు" ఆత్రుతగా అడిగాడు గోపయ్య...

"చచ్చేవాడికి లేని తొందర నీకెందుకంట" కసురుకున్నాడు బ్రహ్మం.

'ఒరేయ్ బ్రహ్మం... ఆ ఎలక్ట్రీషియన్ అరేంజ్‌మెంట్ అంతా సరిగ్గా చేశాడంటావా?" అనుమానంగా అడిగాడు శివయ్య.

"ఆ అనుమానం మీకు ముందే వచ్చి వుండి మీరే ముందుగా ట్రైల్ చూసి వుంటే బాగుండేది" అన్నాడు గోపయ్య.

"అయ్యా... ఈ కరెంట్ షాక్ ఒక్కోసారి విసిరికొడుతుంది. ఒక్కోసారి అతుక్కుపో

తుంది. బహుశ అతుక్కుపోయి ఈ పాటికి చావుని చచ్చివుండాలి. బాడీ వల్లగా మాడిపోకముందే బయటికి తీద్దాం రండి'' అంటూ తలుపు తట్టే లోపే ప్రసాదు బయటికి రానేవచ్చాడు.

ప్రసాదుని చూసిన ముగ్గురు నిశ్చేష్టులై నిలబడి పోయారు.

చూసేప్పటికి వాళ్ళకు అసలు విషయం అర్థ మయ్యింది. వేసవి కాలం కాబట్టి కరెంట్ కోత వుందని... సరిగ్గా ఆ టైములోనే తమ పేటకు కరెంట్ తీసివేస్తారనీను...

★ ★ ★

''అడ్డమైన ప్లాన్లన్నింటికి వేలకువేలు ఖర్చుపెట్టేదెందుకు గాని ఒక్కసారే ఓ లకారం ఖర్చుపెట్టుకుంటారా మాస్టర్‌ప్లాన్ చెపుతాను'' అన్నాడు బ్రహ్మం శివయ్యతో.

''అప్పుడు ఏకంగా గుండు గీయించుకోరు కదా'' అన్నాడు గోపయ్య అనుమానంగా.

''చెప్పరా బాబు చచ్చి నీ కడుపున పుడతా'' అన్నాడు శివయ్య.

''పోలీసు డిపార్ట్‌మెంట్ అంతా మా ఫ్రెండ్సే కదా... ఆ లకారం వాళ్ళకే పడేసి నక్సలైటని ఎన్‌కౌంటర్‌లో వేయిస్తే సరి'' అని అవగానే ''ఆహో ప్లాను సూపర్'' అని బయలుదేర బోయాడు.

సరిగ్గా అప్పుడే ఇద్దరు ముసుగు మనుషులు చేతిలో రివాల్వర్‌తో లోపలికి వచ్చారు.

''ఈ ఊరి పెదకాపు నువ్వేనా'' అనగానే అవును అన్నాడు.

''ఈ ఊరంతా ఎంక్వయిరి చేసి లిస్టు తయారుచేశాం'' అవగానే ''ఓహో ఓటర్ల లిస్టా'' అన్నాడు బ్రహ్మం.

''కాదు తమ్ముడూ... ఈయన వూళ్ళో వాళ్ళదగ్గర గుంజిన వడ్డీల లిస్టు.''

''ఏం పాపం గిన్నిస్ బుక్కులోకెక్కిస్తారా?''

''కాదు రేపు వూరంతా దండోరా వేయించి ఎవరి డబ్బులు వాళ్ళకు పంచాలి'' అన్నారు.

''ఏంటినాయనా? జోకులేస్తున్నారా? ఓరి మీ పెళ్ళాలు ముండమొయ్య... ఇది నా సంపాదన నా ఇష్టం... మీరెవ్వరా పంచమనడానికి'' దబాయించాడు శివయ్య.

''ఆదిలాబాదు అడవుల్లో వుండే అన్నలం'' అవగానే గుండె జల్లుమంది శివయ్యకి.

''ఏంటి ఇంకా అనుమానమా? శాంపిల్‌గా ఓ చెయ్యి నరకమంటావా?'' చెప్పింది చేస్తావా?'' అడిగారు నక్సలైట్లు.

''ఇంకా చెయ్యక ఛస్తాడా? అన్నలు తమరు వెళ్ళండి'' బ్రతిమాలాడు బ్రహ్మం.

''పొరపాటునైనా పోలీసుల సాయం కోరావో శవాలు కూడా మిగలవు'' హెచ్చరించి వెళ్ళిపోయారు అన్నలు.

★ ★ ★

''మరేం చేద్దాం చెప్పండి'' అడిగారు బ్రహ్మం, గోపయ్యా.

చెయ్యదల్చుకున్నదేదో చెవిలో చెప్పాడు శివయ్య... అలాగే అంటూ బయటికెళ్ళిన బ్రహ్మం, గోపయ్యలు అరగంటలో నలుగురు రౌడీలతో వచ్చారు.



## మరో టాప్ సినిమా 'జమీన్'

'క్షత్రియ' తర్వాత మరో టాప్ సినిమా 'జమీన్' త్వరలో పూర్తి కాబోతోంది. పెద్ద తారలు వినోద్‌ఖన్నా, రజనీకాంత్, సంజయ్ దత్, శ్రీదేవి, మాధురీ దీక్షిత్, సుజాతా మెహతాలు నటించే దానికి దర్శకత్వం రమేష్ సిప్పీ.

''మీకు రేపిస్టులుగా బ్రహ్మాండమైన పేరుందని పిలిపించాను. మరో అరగంటలో ఈ ఫోటోలో వున్న అందాల సుందరి ఆంజనేయస్వామి గుడి దగ్గరకొస్తుంది. మీ పని పూర్తి చేయండి. సింగిల్ రేప్ కాదు... సామూహిక రేప్'' డబ్బు కట్టలు ఇవ్వగానే వెళ్ళిపోయారు రౌడీలు.

నక్సలైట్లు చెప్పిన గడువు దగ్గర పడివకొద్దీ శివయ్యకి గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి. ఏడేళ్ళుగా నానా గడ్డి తిని సంపాదించిందంతా ఎవరిది వారికి పంచివ్వాలంటే మనసొప్పడం లేదు కాని అన్నలతో మాత్రం చతురు కాదు. చెప్పింది చెయ్యకపోతే చంపింది కాకుండా ముఖం కూడా చెక్కేసారు. వెధవ డబ్బు పోతే పోయింది ప్రాణాలతో వుంటే చాలనుకున్న శివయ్య దండోరా వేయించాడు.

వూళ్ళో జనం వచ్చి లిస్టు ప్రకారం ఎవరి డబ్బు వారు పట్టుకెళ్ళారు. సరిగ్గా అప్పుడే ఇద్దరు వీధినాటకాలాడేవాళ్ళు కూడా వచ్చి...

''బాబుగారు మాకు ఏదైనా ఇవ్వండి'' అన్నారు.

వాళ్ల గొంతు వినగానే శివయ్యకు అనుమానం వచ్చింది.

'మీ గొంతు ఎప్పుడో ఎక్కడో విన్నట్టుందే' అన్నాడు.

''ఎప్పుడో ఏంటి బాబు... నిన్న నక్సలైట్లలానే వీధినాటకం మా ఇంట్లోనే కదా ఆడింది'' అన్నారు.

ఆ మాటకు గుండె ఆగినట్లనిపించింది శివయ్యకి.

''అంటే నిన్న వచ్చింది మీరా? అసలు నక్సలైట్లు గారా?'' నోరెళ్ళబెట్టాడు శివయ్య...

''మరి లెక్కలన్నీ అంత కరెక్ట్‌గా ఎలా చెప్పగలిగారు'' అడిగాడు బ్రహ్మం.

''ఓ అమ్మాయి గారు రాసిచ్చారు'' అన్నాడు.

''అమ్మాయా? నా దొంగ లెక్కలన్నీ తెలిసిన అమ్మాయెవ్వరా ఈ వూళ్ళో'' అని వింతగా అడుగుతుంటే'' అదిగో ఆ వస్తున్న అమ్మాయిగారే'' అని అంటే వస్తున్న లక్ష్మి వంక చూపించారు.

అంతే... బిత్తరపోయాడు శివయ్య.

''అయ్యా... ఈ ఇంట్లో తమరి వాస్టర్ అయిపోయింది. మునసబు ఉద్యోగాలు మళ్ళీ ఇస్తున్నారు. వెళ్ళి దరఖాస్తు పెట్టుకోండి. లేకపోతే మీరు చేసిన వెధవ పనులకు ఆ కరాటే క్వీన్ లక్ష్మి చేతిలో బలైపోతారు'' అని బ్రహ్మం అంటుంటే లక్ష్మి వైపు చూశాడు. ఆమె ఇంట్లోకి అడుగుపెట్టి వప్పుడు కనిపించిన ఓ మామూలు స్త్రీలా లేదు. కరాటే పోజులో తనను విరగ్గొట్టేందుకు వస్తున్న ఆదిశక్తిలా అనిపించింది.

ఒక్క క్షణం కూడా అక్కడ వుండడం మంచిది కాదని ఊహించిన శివయ్య కాలికి బుద్ధి చెప్పి పరుగు లంకించాడు.

''హమ్మయ్య పీడ వీరగడైపోయింది'' అనుకుంటూ నవ్వుకున్నారు గోపయ్యా, బ్రహ్మం.